# ఆలయ గోపురం



# ఆలయ గోపురం

ఎన్నోపురాణాలు, వేదాలు, ఇతిహాసాలు,అష్టాదశ పురాణాలు,
మరెన్నోపురాతన ఆధ్యాత్మిక గ్రంథాలు మరియు అత్యాధునిక
దిన, వార, పక్ష, మాస పత్రికలలోను ఆధ్యాతిక అంశాలనుపరిశీలించి,
పరిశోధించి వినూత్నంగా రూపొందించిన భక్తి కుసుమం.



శైలి (రచయిత)

వెల : రూ. 200

# 1. స్తుతులు

## శ్రీ గణేశ స్తుతి

**యమేకాక్షరం నిర్మలం నిర్వికల్పం**
**గుణాతీతమానంద మాకారశూన్యమ్**
**పరంపారమోంకార మామ్నాయగర్భం**
**వదంతి ప్రగల్భం పురాణం తమీదే!**

గుణాతీతమగుటచే ఆనందమై ఆకారశూన్యమగుటచే నిర్వికల్పమై, సంసారసాగరమునకు ఆవల సమస్త వేదములను, గర్భమున దాల్చిన నిర్మల ప్రణవాక్షరమూర్తియై, పురాణపురుషుడని చెప్పబడు శివకుమారుడైన గణనాథునికి నమస్కారం.

## శ్రీ మంగళగౌరీ స్తుతి

**సర్వమంగళ మాంగళ్యే**
**శివే సర్వార్థ సాధికే ।**
**శరణ్యే త్ర్యంబికే గౌరి**
**నారాయణి నమోస్తుతే ॥**

అన్ని శుభాలనిచ్చేది, శివుని భార్య, అన్ని కోర్కెలను తీర్చేది, ముగురమ్మల మూలపుటమ్మ, విష్ణువు సోదరి అయిన గౌరీదేవిని శరణుకోరి నమస్కరిస్తున్నాను.

## దక్షిణామూర్తి స్తుతి

**అపార కారుణ్య సుధాతరంగైః**
**అపాంగ పాతైరవలకయంతమ్ ।**

**కఠోర సంసార నిదాఘ తప్తాన్**

**మునీనహం నౌమి గురుం గురూణామ్ ॥**

అపారమైన దయామృత తరంగాలను తన కడకంటి చూపులనుండి జాలువారేలా చూసేవాడు, ఆ చూపులతో కఠోరమైన సంసారపుటెండ సెగలతో తపించేవారిని చల్లబరిచి శాంతినిచ్చేవాడు, గురువులకు గురువైన దక్షిణామూర్తికి, సకలలోక గురువుకి నమస్కారం.

## శ్రీ జ్ఞానసరస్వతీమాతా

శరత్కాల చంద్రునివంటి తెల్లని ఆకారముగల పరబ్రహ్మ స్వరూపిణి, వాసర అను పవిత్ర పీఠములో వెలసిన శ్రీ జ్ఞానసరస్వతీమాతా నీకు హృదయపూర్వకముగా నమస్కరిస్తున్నాను.

## ధన్వంతరీ స్తుతి

వార్ధక్యాన్ని, అనారోగ్యాన్ని, మృత్యువుని నాశనంచేసేవాడు, దేవదానవులంతా నమస్కరించే పాదపద్మాలు కలిగినవాడు, నానావిధ ఔషధాలను అందించే లక్ష్మీవల్లభుడు, ఆదిదేవుడైన ధన్వంతరికి నమస్కారం.

# శ్రీ మూకాంబికాదేవి స్తుతి

**శ్రీచక్రాంకిత బిందుమధ్య నిలయాం పీతాంబరాలంకృతామ్**
**శంఖం చక్రవరాభయంచ, దధతీం బాలేందు మౌళిం శుభామ్**
**సింహాస్యోపరిసంస్థితాం త్రినయనాం, మూకాసురచ్ఛేదినీం**
**శ్రీ కేలాపుర వాసినీం భగవతీం ధ్యాయామి మూకాంబికామ్.**

శ్రీచక్రంలోని బిందుమధ్యలో నిలచి పీతాంబరాలంకృతయై నాలుగు చేతులలో శంఖుచక్రాలను, వరద అభయముద్రలను ధరించి, సిగపై బాలచంద్రుడు ప్రకాశిస్తుండగా, శుభస్వరూపురాలై సింహంపై సంస్థితయైన మూడు నేత్రాలుగల తల్లి మూకాసురుని ఛేదించిన భగవతి శ్రీ మూకాంభికాదేవికి నమస్కారం.

# శివ స్తుతి

**సురగురు సురవర పూజిత లింగం**
**సురవన పుష్ప సదార్చిత లింగం ।**
**పరమపదం పరమాత్మక లింగం**
**తత్ప్రణమామి సదాశివలింగం ॥**

బృహస్పతిచేతను, దేవతలచేతను, పూజింపబడునది, నందనవన పుష్పములచేత అర్చించబడునది, అన్నింటికంటే శ్రేష్ఠమైనది, పరమాత్మస్వరూపమైనది అయిన సదాశిలింగమును నమస్కరించుచున్నాను.

# శ్రీస్తుతి

**సంపత్కరాణి సకలేంద్రియ నందనాని**
**సామ్రాజ్యదాన విభవాని సరోరుహాక్షి**
**త్వద్వందనాని దురితాహరణోద్యతాని**
**మామేవ మాతరనిశం కలయంతు మాన్యే ॥**

పద్మములవంటి కన్నులు గల ఓ లక్ష్మీదేవి! నిన్ను గురించి చేసిన నమస్కృతులు సంపదను కలిగించును. సకల ఇంద్రియములకు సంతోషములు కలిగించును. సామ్రాజ్యమునిచ్చు వైభవముకలవి, పాపములను నశింపజేయు శక్తిగలవి. మాన్యురాలవగు ఓ తల్లీ! నీవెల్లప్పుడూ నన్ను అనుగ్రహించుగాక!

## స్వస్తిక్ స్తుతి

**స్వస్తిన ఇంద్రో వృద్ధశ్రవాః**
**స్వస్తిన పూషా విశ్వవేదాః**
**స్వస్తిన స్తార్క్ష్యో అరిష్ట నేమిః**
**స్వస్తినో బృహస్పతిర్దధా ।**

గొప్పకీర్తి కలిగిన ఇంద్రుడు శుభములిచ్చుగాక, విశ్వజ్ఞాన స్వరూపుడైన సూర్యభగవానుడు (పూష) మాకు శుభములిచ్చుగాక, అమోఘములైన ఆయుధాలు గల గరుత్మంతుడు మాకు శుభములిచ్చుగాక. బృహస్పతి మమ్ము రక్షించుగాక.

## పాంచజన్య స్తుతి

**విష్ణోర్ముఖో త్థానిల పూరితస్య**
**యస్యధ్వని ర్దానవ దర్పహంతా**
**తం పాంచజన్యం శశికోటి శుభ్రం**
**శంకం సదాహం శరణం ప్రపద్యే**

విష్ణువుచేత పూరించబడి, ఆ ధ్వనితో దానవ దర్పాన్ని హరింపజేస్తూ చంద్రునిలా వెలిగిపోయే పాంచజన్యాన్ని ఎల్లప్పుడూ శరణు కోరుతున్నాను.

# శ్రీ రంగనాథ స్తుతి

నీలాంబువర్ణే భుజపూర్ణకర్ణే
కర్ణాంతనేత్రే కమలాకళత్రే
శ్రీవల్లి రంగేజితమల్లరంగే
శ్రీరంగరంగే నమతానమామి ॥

నీలకమలవర్ణుడూ, భుజాలవరకూ శ్రవణాలూ, చెవులవరకూ నేత్రాలున్నవాడూ, లక్ష్మీదేవి ధర్మపత్నిగా కలవాడు, శ్రీవల్లి ఆండాళ్‌కు హృదయాన్ని ఇచ్చిన శ్రీరంగ రంగధామునికి కైమోడ్పులు.

# శ్రీ వరలక్ష్మీ స్తుతి

శరదించు వికాస మందహాసామ్
స్ఫురదిందీవరలోచనాభిరామామ్
అరవింద సమాన సుందరాస్యామ్
అరవిందాసన సుందరీ ముపాసే

శరత్కాలమునందలి చంద్రుని కాంతివంటి చిరునవ్వు కలిగినది, వికసించిన నల్లకలువల వంటి కన్నులతో ప్రకాశించునది, పద్మమువంటి సుందరమైన ముఖం కలిగినది, పద్మాసనమున శోభిల్లునది అయిన వరలక్ష్మీదేవిని ఉపాసించుచున్నాను.

# శ్రీ దక్షిణామూర్తి ధ్యానం

గురవే సర్వలోకానాం భిషజే భవరోగిణామ్
నిధయే సర్వవిద్యానాం దక్షిణామూర్తయే నమః

సర్వలోకములకు గురువర్యుడను, భవరోగులకు మహావైద్యుడును, సర్వవిద్యలకు నిధి అయిన శ్రీ దక్షిణామూర్తికి నమస్కారము.

# శ్రీ హనుమత్ స్తుతి

**బుద్ధిర్బలం యశోధైర్యం**
**నిర్భయత్వ మరోగతా ।**
**అజాడ్యం వాక్పటుత్వంచ**
**శ్రీహనుమత్ స్మరణాద్భవేత్ ॥**

బుద్ధి, బలం, కీర్తి, ధైర్యం, నిర్భయత్వం, అనారోగ్యం వంటి జాడ్యాలు తొలగడం, వాక్పటుత్వం మొదలైనవన్నీ హనుమంతుని స్మరణతో లభిస్తాయి. పవిత్రమైన హనుమంతుని నామాన్ని భక్తితో పన్నెండు సార్లు తలిస్తే చాలు కార్యసిద్ధి అవుతుంది.

# గీతా స్తుతి

**మహాపాపాది పాపాని గీతాధ్యానం కరోతి చేత్ ।**
**క్వచిత్ స్పర్శం న కుర్వన్తి నళినీదళమంభసా ॥**

ఎవరైతే గీతాధ్యానం చేస్తారో వారికి కమలపత్రానికి నీరంటని చందంగా మహాపాపాది పాపాలు కొంచమైనా అంటవు.

**కళాతీత కళ్యాణ కల్పాంతకారీ**
**సదా సజ్జనానందదాతా పురారీ**
**చిదానంద సందోహ మోహాపహారీ**
**ప్రసీద ప్రసీద ప్రభోమన్మథారీ**

కళాతీతుడు, కళ్యాణ స్వరూపుడు, కల్పమును అంతం చేసేవాడు, సజ్జనులకు ఎల్లప్పుడూ ఆనందం కలిగించేవాడు, త్రిపురాసురవైరి, సచ్చిదానందఘనుడు, మోహాన్ని హరించేవాడు, మనస్సును మథించే మన్మథునికి శత్రువు అయిన ఓ శివా! ప్రసన్నుడవు కమ్ము.

# కల్కి ప్రార్థన

**శిష్టజనావన దుష్టహరా, ఖగతురగోత్తమ వాహన తే**

**కల్కిరూప పరిపాలయమాం, భక్తం తే పరిపాలయమాం**

కలికాలమందు అవతరించి, ఆకాశమునందు సంచరించు అశ్వము వాహనంగా కలవాడవై, దుష్ట శిక్షణమును, శిష్టరక్షణమును చేయగల కల్కిరూపుడవగు శ్రీ మహావిష్ణో! నీకు నమస్కారము. భక్తుడనగు నన్ను రక్షింపుము.

# శాంతి ప్రార్థన

**ద్యౌః శాన్తిరన్తరిక్షః శాన్తిః**

**పృథివీ శాన్తిరాపః శాన్తి రోషధయః శాన్తిః**

**వనస్పతయః శాన్తిర్విశ్వేదేవాః శాన్తిర్బ్రహ్మ శాన్తిః**

**సర్వం శాన్తిః శాన్తిరేవ శాన్తిః సామాశాన్తిరేధి ॥**

ఆకాశం, అంతరిక్షాల శాంతి, భూమి, బలం, ఓషధులు, వృక్షముల యొక్క శాంతి, సమస్త దేవతల యొక్క శాంతి, బ్రహ్మము యొక్క శాంతి, సమస్త విశ్వం యొక్క శాంతి, శాంతి యొక్క శాంతి ఈ సమస్త శాంతి నీకు కలుగుగాక. అట్టి శాంతిస్వరూపుడైన పరమాత్మకు నమస్కారం.

# శ్రీ గురు స్తుతి

**గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః**

**గురుర్దేవో మహేశ్వరః**

**గురుస్సాక్షాత్ పరంబ్రహ్మ**

**తస్మై శ్రీ గురవే నమః**

గురువు బ్రహ్మ విష్ణు మహేశ్వరులతో సమానము. సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపమైన గురువుకు నమస్కారం.

# నవనాగ స్తుతి

**అనంతో వాసుకిః శేషః పద్మనాభశ్చ కంబళః**

**శంఖపాలో ధార్తరాష్ట్ర స్తక్షకః కాళియస్తథా**

**ఏతేషాం నవనామాని నాగానాం చ మహాత్మనాం**

**సాయంకాలే పఠేన్నిత్యం ప్రాతః కాలే విశేషతః**

**విషాత్తస్య భయంనాస్తి సర్వత్ర విజయీభవేత్**

అనంత, వాసుకి, ఆదిశేష, పద్మనాభ, కంబళ, శంఖ పాల, ధృతరాష్ట్ర, తక్షక, కాళియమునలనే తొమ్మిది సర్పాలను ఉదయ, సాయంకాలాలలో ధ్యానించినవారికి విషభయం ఉండదు. సర్వత్రా జయం కలుగుతుంది.

# వామనావతార ప్రార్థన

**భవబంధన హర వితతమతే పాదోదక, నిహతాఘతతే**

**పటువటువేష మనోజ్ఞ! నమో, భక్తంతే పరిపాలయమామ్**

విశాలమైన బుద్ధిగలవాడవై నీ పాదపద్మములయందు జన్మించిన గంగానదిచే అందరి పాపాలను హరించివేసి, సంసారబంధమునుండి విడిపించుచూ, దానవేంద్రుడైన బలిచక్రవర్తిని పాతాళానికి అణగద్రొక్కుటకై మనోహరమైన బ్రహ్మచారి రూపమును ధరించినవాడని ప్రసిద్ధిపొందిన శ్రీ మహావిష్ణో! నీకు నమస్కారము. భక్తుడనైన నన్ను రక్షింపుము.

# శ్రీ సూర్య స్తుతి

**విశ్వేశం, విశ్వకర్తారం మహాతేజః ప్రదీపనమ్ ।**

**మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥**

ప్రపంచానికి ప్రభువు, లోకకర్త, తేజస్సులను ప్రకాశింపజేసేవాడు, మహాపాపాలను పోగొట్టే శ్రీ సూర్యనారాయణునికి నమస్కారం.

# ౭. ఆధ్యాత్మికం

## స్వస్తిక్ శక్తి

'స్వస్తిక్' అంటే మంచి అస్తిత్వం, శక్తి అని అర్థం. ఏ శుభకార్యాన్నైనా ఈ స్వస్తిక్ మంత్రంతోనే ప్రారంభిస్తారు. అనేక సందర్భాలలో స్వస్తిక్ చిహ్నాన్ని కుంకుమతో తయారు చేసి ప్రవేశద్వారాల వద్ద అలంకరిస్తారు.

అక్షరాలలో ఓంకారమెంత పవిత్రమో, వేదసారమో, అలాగే స్వస్తిక్ చిహ్నం కూడా అని శ్రీరామచంద్రుడు చెప్పాడని పురాణవచనం. స్వస్తికుడనే రాజు రావణ గర్వ భంగంచేసి, లంకలో స్వస్తికాకృతిలో భవనాలు నిర్మించుకునేటట్లు చేశాడనే ఐతిహ్యం ఉంది.

## గుణశోభ

ఐశ్వర్యానికి అలంకారం మంచితనం, పరాక్రమానికి మాట శోభనిస్తుంది. జ్ఞానానికి శాంతం, పాండిత్యానికి వినయం అందాన్నిస్తుంది. ధనముంటే సత్ పాత్రదానం, తపస్సుకు కోపం లేకుండా వుండటం, సమర్థునికి క్షమాగుణం అలంకారమవుతుంది.

ధర్మానికి నిర్వ్యాజత, సమత తేజస్సును ఇస్తాయి. ఐతే మిగతా గుణాలు ఏవున్నా లేకున్నా మంచి నడవడి సర్వజనులకూ శోభనొసగుతుంది. –భర్తృహరి

# మనసును జయించాలి

**మనో మధుకరో మేఘో, మానినీ మదనో మరుత్**
**మామదో మర్కటో మత్స్యః మకారా దశ చంచలాః**

మనసు, తేనెటీగ, మేఘం, మహిళ, కామం, గాలి, లక్ష్మి, మదం, కోతి, చేప – పద్యంలోని ఈ దశ మకారాలు చంచలమైనవి. వీటిలో మనసే రాజూ, మంత్రి.

అద్భుతమైన మానవుడు, అన్నిటిపై తన విజయ పతాకాన్ని ఎగురవేస్తున్నాడు. భార్యపై పెత్తనం సాధించాలని భర్త, భర్తపై పెత్తనం సాధించాలని భార్య, తల్లిదండ్రులు తమ పిల్లలపై, పాలకులు ప్రజలపై – ఈ రీతిగా పరస్పరం పెత్తనం కావాలంటున్నారు.

చంచలమైన మనసుపై విజయం సాధించక, మరి దేనినైనా గెలిచి లాభమేమి ? చంచలమైన మనసుకు దాసుడైనవాడు ప్రపంచానికీ దాసుడవుతాడు. మనసు రాగద్వేషాలతో నిండుకొన్నది కదా ? ఈ దోషాలను తరిమివేసి, మనం మనసును జయించాలి.

మనసును పూర్తిగా మన వశం చేసుకోవాలి. అపుడు విశ్వాన్నే జయించగలం. అందుకే విజ్ఞులు "జితే మనసి జితం సర్వం" మనసును గెలిస్తే ప్రపంచాన్ని జయించగలం. మనసును జయించినవారినే మహాత్ములన్నారు. వారికి మనం శరణాగతులవుతున్నాం. మనసు మర్మం ఎరిగినవాడే ఘనుడు అన్నాడు త్యాగబ్రహ్మ.

**ఏ దానాలు వృద్ధాప్యంలో రక్షిస్తాయి ?**

జలదానము, అన్నదానము చేసినవారికి వృద్ధాప్యమున, మరణ సమయాన ఎట్టి బాధలూ కలగవని అష్టాదశ పురాణాల్లోని శ్రీమార్కండేయ పురాణం చెబుతోంది. అలాగే చలికాలంలో శీతల బాధలు పోవటానికి కట్టెలు, దుస్తులు ఇచ్చిన వారికి వృద్ధాప్యమున చలి బాధించదు. చందనము దానము చేసిన వారికి ఎండాకాలం తాపము దరి చేరదు.

## సృష్టి

సృష్టి మంచీకాదు, చెడూ కాదు. అది అంతే. మనిషి మనస్సే అన్నింటినీ కల్పించుకుంటుంది. అన్నిటికీ విలువనాపాదిస్తుంది. ఇదే లోకంలోని దుఃఖానికి మూలం. సృష్టి రావిచెట్టు వంటిది. దాని పళ్ళను తినటానికో, కొమ్మల మాటున తలదాచుకోవటానికో పక్షులు వస్తాయి. ఆ చెట్టు నీడ ఇచ్చే చల్లదనం కోసం మనుషులు వస్తారు. కాని కొందరు ఆ చెట్టుకే ఉరిపోసుకోవచ్చు కూడా!

చెట్టు మాత్రం నిశ్చింతగా, తనని ఎవరు ఎలా ఉపయోగించుకున్నా, ఏమీ పట్టించు కోకుండా తన మానాన తానుంటుంది. అన్ని కష్టాలను కల్పించుకునేది మనిషి మనస్సే. తరువాత సహాయంకోసం ఏడ్చేదీ అదే.

ఒకరికి శాంతిని, ఇంకొకరికి శోకాన్నీ ఇచ్చేటంతటి పక్షపాత బుద్ధికలవాడా భగవంతుడు ? సృష్టిలో అన్నింటికీ స్థానముంటుంది. కాని అందులోని మంచినీ, పుష్టినీ, సౌందర్యాన్నీ మనిషి గమనించడు. ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటాడు.

**వేదాలనీ, ధర్మశాస్త్రాలనీ, ధర్మకార్యాలనీ నిందిస్తే కలిగే పాపం ?**

అట్టివాటినిగాని, అట్టి సంబంధిత వ్యక్తుల్ని గాని కించపరిస్తే సకల దరిద్రాలు ఆవహిస్తాయి. కూటికీ, గుడ్డకీ

వెతుక్కోవాల్సి వస్తుంది. చేయి చాపకూడనిచోట చాపాల్సి వస్తుంది.

ఉన్నదంతా పోవటంద్వారా దుర్భర జీవితాన్ని గడపాల్సి వస్తుంది. అలా వేద ఋషులనూ, ధర్మ శాస్త్రాలనూ నిందించినందుకే చాలాసార్లు ఇంద్రుడు ఇంద్ర పదవిని సహితం పోగొట్టుకున్నాడు. శచీదేవికి కూడా కనిపించకుండా దాక్కోవాల్సి వచ్చింది ఇంద్రుడికి.

అలాగే రోమపాదుడు విప్రులపట్ల మహాపరాధం చేసినందుకు మహాదుర్భిక్షాల్ని పొందాల్సి వచ్చింది. ఆ పై ఋష్యశృంగుణ్ణి పిలిపించి చేసిన తప్పులను సరిచేసుకున్నాడు.

**హిందువులకు, మహ్మదీయులకు, క్రైస్తవులకు వేరు వేరు స్వర్గాలున్నాయా?**

దేవుడు వేరుగా వుంటే అన్నీ వేరుగానే వుంటాయి. కాని వున్నదేవుడొక్కడే అని గ్రహించితే ప్రపంచంలో నరకయాతన వుండదు.

**విద్యలేని వానికంటే విద్యవున్న వింతపశువులే ఎక్కువ కనిపిస్తున్నారే ?**

విద్యలేనివాడు నాడూ నేడూ పశువే. కాని ఈనాడు విద్య ఎక్కడుంది. వేలుపోసి కొనుక్కునే చదువు మాత్రమే వుంది.

ఈ చదువులు మనిషికి వివేకాన్నివ్వవు. మానవత్వానికి అవసరమైన వినయం, శీలం, సత్ప్రవర్తన ఇవ్వవు. ఆత్మాభిమానాన్ని చంపి, వేలల్లో జీతం వస్తున్నా లంచంపట్టే, అడుక్కుతినే బుద్ధిహీనుల్నిస్తున్నాయి. నిజానికి వీరికంటే పశువులు వేయిరెట్లు గొప్పవి.

**కంచుపాత్రల్లో ఎవరు భోజనం చెయ్యకూడదో వివరించండి ?**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Alaya+Gopuram**

* * *